

హైవేను కమ్మేసిన పొగమంచు

చలి @ 6.9

కోహీర్‌లో మరింత పడిపోయిన ఉష్ణోగ్రత

కోహీర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మెదక్ జిల్లాను చలి వణికిస్తున్నది. రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతున్నది. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో శుక్రవారం తెల్లవారు జామున ఈ సీజన్‌లోనే అత్యల్పంగా 6.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోనే కోహీర్ మండలం చలి తీవ్రతలో మరోసారి రెండో స్థానంలో నిలిచింది. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో 9.1 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్‌లో 9.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈశాన్యం నుంచి చలి గాలులు విస్తుండడంతో చలి తీవ్రత పెరుగుతున్నదని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. సంక్రాంతి వరకు చలి తీవ్రత కొనసాగే అవకాశముందని తెలిపారు. ఎముకలు కొరికే చలికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచే చలి ప్రభావం ప్రారంభమవుతుండడంతో ప్రజలు ఇళ్లలోకి చేరుకుంటున్నారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 9 దాటినా బయటకు రావడానికి జంకుతున్నారు. తెల్లవారినా చలి మంటలు వేసుకుంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఉష్ణోగ్రత వివరాలు

సంగారెడ్డి జిల్లాలో కోహీర్ 6.9, అల్గోల్ 7.6, న్యాల్‌కల్ 7.7, నల్లవల్లి 8.1, అల్మాయిపేట్ 8.6, ఆర్సీపురం 8.8, లక్ష్మీసాగర్ 9, మల్‌చెల్మ 9.2, కంకోల్ 9.2, కంది 9.6, సిర్గాపూర్ 9.6 కంగ్టి 9.8, అన్నాసాగర్ 9.8, నిజాంపేట్ 9.8, పుల్కల్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ 9.1, బోడగట్టు 9.2, కొత్తపేట 9.7, చిప్పల్‌తుర్తి 9.9, శివ్వంపేట 9.9 డిగ్రీలుగా నమోదయ్యాయి. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్‌లో 9.7, రాయపోలు మండలం బేగంపేట్‌లో 10.2 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

నేడు మెదక్‌లో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు



ఫైల్

మెదక్ కల్చరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఏబీఎన్-ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు . గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్టవారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్ వేర్) నేడు మెదక్ జిల్లా కేంద్రం వెంకట్రావునగర్‌లోని సిద్ధార్థ మోడల్ హైస్కూల్ ఆవరణలో జరుగనున్నాయి. ఈ పోటీలకు స్పాన్సర్‌గా సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్ అధినేత కె.శ్రీనివాస్ చౌదరి వ్యవహరిస్తున్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళలు ఉదయం 9 గంటల వరకు స్కూల్ వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. మొదటి బహుమతి రూ. 6 వేలు, రెండో బహుమతి రూ. 4 వేలు, మూడో బహుమతి రూ. 3 వేలు. పోటీల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరికి బహుమతులు ఇస్తారు. ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, అదనపు ఎస్పీ మహేందర్, డీఈవో రాధాకిషన్ పాల్గొననున్నారు.

అటవీ మార్గం.. అతివేగం..

ప్రాణాలు తీసిన మూల మలుపు

- రెండు ఆటోల పైకి దూసుకెళ్లిన కారు
- నలుగురు మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు
- కొత్తగా ఉద్యోగంలో చేరిన ఏఈ, డిగ్రీ విద్యార్థిని..
- బంధువుల ఇంటికి వెళ్లి వస్తున్న యువకుడు, ఆత్మీయులను కలిసేందుకు వెళ్తున్న వృద్ధురాలు...
- కుటుంబాల్లో తీరని శోకం మిగిల్చిన ప్రమాదం



ప్రమాద స్థలంలో నుజ్జయిన ఆటో, చెల్లాచెదరుగా పడిఉన్న మృతదేహాలు

నర్సాపూర్/గుమ్మడిదల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): అటవీ మార్గంలో అతి వేగంగా దూసుకొస్తున్న కారు.. ఎదురుగా ప్రమాదకరమైన మలుపు.. అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోల పైకి దూసుకెళ్లి నలుగురి ప్రాణాలు బలిగొన్నది. ప్రమాద తీవ్రతకు అక్కడిక్కడే ముగ్గురు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. మరో ముగ్గురు తీవ్రగాయాలతో ఆస్పత్రిపాలయ్యారు. జాతీయ రహదారి 765(డి)పై మెదక్-హైదరాబాద్ మార్గంలో అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఈ ఘోర ప్రమాదం జరిగింది. పోలీసులు, మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి అటవీ ప్రాంతంలో మేడాలమ్మ మలుపు వద్ద మెదక్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ప్రయాణికుల ఆటో, వెనకాలే కూరగాయలతో వస్తున్న మరో ఆటోను ఢీకొట్టింది. దీంతో రెండు ఆటోల్లో ఉన్నవారు ఎగిరి రోడ్డుపై పడ్డారు. ప్రయాణికుల ఆటోలో ఉన్న మనీషా(25), ఐశ్వర్య (22), మాలోత్ ప్రవీన్(30) అక్కడిక్కడే మృతిచెందగా.. అనుసూయ(62) చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతిచెందారు. ఆటో నడుపుతున్న సంతోష్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కూరగాయాలతో వస్తున్న ఆటోలో ఉన్న రాజు, ప్రవీణ్‌కు తీవ్రగాయాలవడంతో నర్సాపూర్ ఆసుపత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. కారు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

సివిల్స్ సాధించాలనే కల తీరుకుండానే..

రుస్తుంపేటకు చెందిన ఐశ్వర్య కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఐఏఎస్ అకాడమీ-డిగ్రీ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతోంది. చిన్నప్పటి నుంచి సివిల్స్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని చదివేది. స్వగ్రామంలోనే వ్యవసాయం చేసుకునే తండ్రి అనిల్ ఎంత కష్టమైనా కుమార్తె కల నెరవేర్చాలని హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివే తన కూతరు కలెక్టర్ అవుతుందనుకుంటే అందనంత ఎత్తుకు వెళ్లిపోయిందని తల్లిదండ్రులు

మిగతా 8వ పేజీలో..

తిరుపతి మొక్కు చెల్లించకుండానే..

ప్రమాదంలో మృతిచెందిన మనీష నర్సాపూర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సబ్‌డివిజన్‌లో ఏఈగా రెండు నెలల క్రితమే ఉద్యోగంలో చేరారు. శిక్షణ అనంతరం వారం క్రితమే ఆమెకు నర్సాపూర్ మండల ఏఈగా బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం విధులకు హాజరుకావడానికి ఆటోలో వస్తుండగా మృత్యువాతపడ్డారు. మనీషా స్వగ్రామం మెదక్ సమీపంలోని పేరురు కాగా.. మనీష తండ్రి వెంకట్‌రెడ్డి షాపూర్‌లో అద్దె ఇంట్లో ఉండి ఎలక్ట్రీషియన్ పని చేసుకుంటున్నారు. చదువులో చురుకుగా ఉండే ఆమెను తల్లిదండ్రులు కష్టపడి సివిల్ ఇంజనీరింగ్ చదివించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో కష్టాలు తీరిపోతాయని, చెల్లెలిని ఉన్నత చదువులు చదివిస్తానని ఆమె తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. మొదటి నెల జీతం రెండు రోజుల క్రితమే చేతికిరాగా తిరుపతి వెంకన్న హుండీలో వేసి మొక్కు తీర్చుకోవడానికి సిద్ధమవుతుండగా అర్ధాంతరంగా మృతిచెందారు. మొక్కు తీర్చుకుంటానన్న బిడ్డ దేవుడి దగ్గరే వెళ్లిపోయిందని ఆ తల్లిదండ్రులు రోధించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ప్రమాదం విషయం తెలుసుకున్న పీఆర్ డీఈఈ రాధికాలక్ష్మి ఆసుపత్రికి చేరుకుని మనీషా తల్లిదండ్రులను ఓదార్చారు.



నర్సాపూర్ ఆసుపత్రి వద్ద రోదిస్తున్న ఏఈ మనీష తల్లిదండ్రులు

పేరుకే జాతీయ రహదారి

హైవే 765(డి) అటవీ ప్రాంతంలో ప్రమాదకరమైన మలుపులతో ప్రాణాలు తీస్తున్నదనే విమర్శలున్నాయి. బాలానగర్-మెదక్ మధ్య ఉన్న ఈ హైవేను గండిమైసమ్మ వద్ద ఔటర్ రింగురోడ్డు నుంచి మెదక్ వరకు 60 కిలోమీటర్ల మేర ఇటీవల విస్తరించారు. కానీ, వాస్తవానికి గుమ్మడిదల నుంచి కౌడిపల్లి వరకు ఉన్న అటవీ ప్రాంతంలో గ్రామాలు ఉన్నచోటనే విస్తరించారు. మిగిలిన రోడ్డును విస్తరించకపోగా.. మలుపులను అలాగే వదిలేశారు. వాహనాల సంఖ్య పెరగడంతో మలుపుల వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. శుక్రవారం జరిగిన ప్రమాదం కూడా మూలమలుపు వద్దనే జరగడం గమనార్హం.

రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు

- జిమ్మిక్కులకే సావిత్రిబాయి జయంతిని టీచర్స్ డేగా ప్రకటన 7
- పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు



విలేకరులతో మాట్లాడుతున్న బీవీ రాఘవులు

జీవో 355తో బల్దియా ఖజానా ఖాళీ



- కొనసాగుతున్న కొవిడ్ లాక్‌డౌన్ నాటి ఉత్తర్వులు 8
- సదాశివపేటలో దుర్వినియోగం
- సాధారణ ఖర్చులూ ఇదే పద్దు కింద

రాయసముద్రం.. కళావిహీనం

- కాలనీల్లో నుంచి చెరువులోకి మురుగు ప్రవాహం
- నిలిచిన మినీట్యాంక్‌బండ్ పనులు
- భెల్ పరిశ్రమతో హద్దురాళ్ల పంచాయితీ 7



రాయసముద్రం చెరువులోకి చేరుతున్న మురుగు

లంచం అడిగితే అరెస్టే..

ఏసీబీ డీఎస్పీ నంబర్ 9154388947

శేఖర్‌గౌడ్, ఇన్‌చార్జి ఏసీబీ డీఎస్పీ, ఉమ్మడి మెదక్

ఫేస్‌టుఫేస్

లంచం అడిగినా అరెస్ట్ చేస్తున్నారు. చట్టంలో మార్పులు వచ్చాయా?

ఇది కొత్త చట్టమేమీ కాదు. అవినీతి నిరోధక చట్టంసెక్షన్ 7ఏ చాలాకాలంగా అమలవుతోంది. దీని ప్రకారం లంచం అడగడం కూడా నేరమే.

వ్యక్తిగత కక్షతో ప్రభుత్వ ఉద్యోగులపై తప్పుడు కేసులు పెట్టే అవకాశం ఉంది కదా?

బాధితులు ఫిర్యాదు చేసినప్పుడే అన్ని ఆధారాలను పరిశీలించి, ఆడియో, వీడియో రికార్డులను తయారుచేసి హైదరాబాద్ కార్యాలయానికి సమాచారం ఇస్తాం. ఆయా రికార్డులను ల్యాబ్‌కు పంపించి నిర్ధారణ చేసుకున్న తర్వాత సదరు ఉద్యోగి డబ్బులు అడిగినట్టు తేలితేనే అరెస్ట్ చేస్తాం.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 7ఏ సెక్షన్ కింద కేసులు నమోదు చేశారా? ఎవరినైనా అరెస్ట్ చేశారా?

సంగారెడ్డి జిల్లాలో ఒక కేసు నమోదైంది. అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిని అరెస్ట్ చేశాం. బాధితుడు అందజేసిన ఆడియో, వీడియో రికార్డులు సరైనవేనని నిర్ధారణ చేసుకున్న తర్వాతనే అరెస్ట్ చేశాం.

ఏసీబీకి ఎలా ఫిర్యాదు చేయాలి?

ఎవరైనా ఉద్యోగులు లంచం అడిగితే టోల్‌ఫ్రీ నంబరు 1064 లేదా ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ నంబరు 9154388947కు ఫిర్యాదు చేయవచ్చు. లేదా, సంగారెడ్డిలోని ఏసీబీ కార్యాలయంలో సంప్రదించాలి. బాధితుల నుంచి అన్ని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు ప్రారంభిస్తాం.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏసీబీలో సరిపడా సిబ్బంది ఉన్నారా?


ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీలో డీఎస్పీ, ఇద్దరు సీఐలతో పాటు ఎనిమిది మంది సిబ్బంది ఉన్నారు. అవినీతికి వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. టోల్‌ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పిస్తున్నాం.

- సంగారెడ్డి క్రైం (ఆంధ్రజ్యోతి)

డ్రగ్స్, గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

ఝరాసంగం, జనవరి 3(ఆంధ్రజ్యోతి) : డ్రగ్స్, గంజాయి విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీలపల్లితండాలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను సీజ్ చేశారు. చీలపల్లితండాకు చెందిన కొందరు గంజాయి, ఇతర నేరాలకు పాల్పడుతునట్లు తెలిసిందని, అందుకే తండాలో తనిఖీలు నిర్వహించామన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్
64 Channel Dolby atmos 4k laser projection Centrally Air Conditioned with Luxary Seats (ప్రారంభ చిత్రం)

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మీరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మీరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మీరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మీరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈ నెల 14న బ్రహ్మాండమైన విడుదల



[illegible] ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మీరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మీరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00

సూపర్‌స్టార్ 'కృష్ణ' నటించిన ఆఖరి చిత్రం



వెంకటసాయి 70 - కీసర 9.00pm
సాయిరాం 70 - పోచంపల్లి 11.00,2.00,6.00,9.00
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.00pm
శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	GHR కాంప్లెక్స్ - కోదాడ	వెంకటేశ్వర 70 - బాన్సువాడ	వెంకటేశ్వర టాకీస్ - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ	సినిమాస్ - ఆర్మూర్	భువనేశ్వరి టాకీస్ - విజా	జగదాంబ టాకీస్ - వెంకటాపురం
శ్రీనివాస - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్	రామకృష్ణ టాకీస్ - నాగర్‌కర్నూల్	కృష్ణ టాకీస్ - నందిపేట
శ్రీనివాస 70 - కరీంనగర్	తిరుమల 70ఎంఎం - గజ్వేల్	భవాని 70ఎంఎం - కొత్తకోట	లక్ష్మి టాకీస్ - మాల్
గీతా - నిజామాబాద్	రామకృష్ణ - ఎల్లారెడ్డిగూడ	శివశక్తి 70ఎంఎం - ఆందూర్	శ్రీనివాస - కద్తాల్
వేణుమాల్ - నిజామాబాద్	SRI LAKSHMI GAYATHRI FILMS 9391176659		

నేడే చూడండి



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00am	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.00pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.40pm	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.55,1.40
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.45pm	లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am

ఎస్2 - వరంగల్	గీతా - నిజామాబాద్	సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ	వేణుమాల్ - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్	GHR కాంప్లెక్స్ - కోదాడ	NTR CINEMAS

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.10pm

సాయి డీలక్స్ - నర్సాపూర్	వెంకటేశ్వర 70 - బాన్సువాడ	భువనేశ్వరి ఎ/సి - విజా	హరిహర 70ఎంఎం - జమ్మికుంట
బృందావన్ 70 - ఆర్మూర్	లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట	వనయాంబ - ముక్తిపాడు	

విజయవంతమైన 2వ వారం



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్ర/నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.15pm	స్వప్న 70 - కాటెదాన్ 11.00,6.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.25,8.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,1.15,7.40,10.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.05,4.35,10.15

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.55pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,7.25,10.30
గలేరియా - పంజాగుట్ట 4.40pm	మూవీటైం - అమీర్‌పేట్ 7.30pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.45pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.00pm
టిఎస్ఆర్ - కొంపల్లి 4.45pm	స్కై మాల్ - సనత్‌నగర్ 12.30pm
సినీమార్ట్ - ఆర్.సిపురం 10.30,1.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.00pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.25pm	లక్ష్మీకళ - మూసాపేట్ 9.30pm
సినీస్క్వేర్ - ఉప్పల్ 10.20,4.25,7.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 12.00,2.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.30,7.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20,7.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.20pm	

GLOBAL CINEMAS RELEASE

క్రైం కార్నర్

ఉపాధి కరువై ఆటో డ్రైవర్ ఆత్మహత్య


తలారి బాలనర్సయ్య మృతదేహం

చేర్యాల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి కరువై ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల పరిధిలో చోటుచేసుకున్నది. మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమురవెల్లి మండలంలోని మర్రిముస్త్యాల గ్రామానికి చెందిన తలారి బాలనర్సయ్య(42) 15 ఏళ్లుగా ఆటో నడుపుకుని జీవిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొన్నాళ్లుగా ఆటో సరిగ్గా నడవకపోవడంతో ఉపాధి కోల్పోయాడు. కుటుంబపోషణ భారమవడంతో మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాసేపటికి గమనించిన కుటుంబసభ్యులు చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలనర్సయ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మార్చురీలో పోస్టుమార్టం నిర్వహింపచేసిన అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

చెరువులో దూకి మహిళ..

తూప్రాన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ మనస్తాపం చెంది చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన తూప్రాన్ పట్టణ పరిధిలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. ఎస్‌ఐ శివానందం కథనం ప్రకారం.. తూప్రాన్ బ్రాహ్మణపల్లికి చెందిన ఇటిక్యాల అంజమ్మ(55) కొద్దిరోజులుగా మోకాళ్ల నొప్పులు, కంటిచూపు సరిగా లేకపోవడం, నరాల వీక్‌నెస్‌తో ఇబ్బందులను ఎదుర్కొంటుంది. వైద్య చికిత్సలు చేయించుకున్నప్పటికీ తగ్గలేదు. ఈ విషయంలో తనలో తాను బాధపడుతుండేది. గురువారం రాత్రి అందరూ పడుకోగానే ఇంట్లోంచి వెళ్లిపోయి సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నది. శుక్రవారం ఉదయం చెరువులో అంజమ్మ శవం తేలడంతో గుర్తించారు. అంజమ్మ కొడుకు ఇటిక్యాల మదుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివానందం తెలిపారు.

దుబ్బాకలో మరొకరు..

దుబ్బాక, జనవరి3 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తిచెందిన మహిళ ఆత్యహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం దుబ్బాకలో చోటుచేసుకున్నది. ఎస్‌ఐ గంగరాజు, కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక పట్టణానికి చెందిన వీరబత్తిని విమల(63) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఆస్పత్రులకు తిరిగినా తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది, ఇంట్లో అందరూ పడుకున్నాక గురువారం అర్ధరాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

110 కిలోల గంజాయి పట్టివేత

- సినీ ఫక్కీలో వాహనాన్ని వెంటాడి పట్టుకున్న పోలీసులు

సంగారెడ్డి క్రైం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసులు శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో 110 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సినీ ఫక్కీలో పోలీసులు స్మగ్లర్ల వాహనాన్ని వెంటాడి పట్టుకున్నారు. ఎస్పీ రూపేష్ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ శివలింగం, ఎస్‌ఐలు కాశీనాథ్, ప్రసాద్‌రావు, రాజేందర్‌రెడ్డి జహీరాబాద్ శివారులోని పాత ఆర్టీవో చెక్‌పోస్టు వద్ద శుక్రవారం తెల్లవారుజామున వాహన తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి ముంబై వైపు వెళ్తున్న ఓ కారును ఆపే ప్రయత్నం చేయగా వారు ఆపకుండా ముందుకు వెళ్లారు. పోలీసులు ఆ కారును వెంబడించి జహీరాబాద్ శాంతినగర్‌కు చెందిన మహ్మద్ అక్బర్(22), మహ్మద్ సల్మాన్(24)ను అరెస్ట్ చేశారు. ఒకరు పరారయ్యాడు. కారులోని రూ.30 లక్షల విలువైన 110 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

మద్యంలో విషం కలిపి.. హత్యాయత్నం

- ముగ్గురి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

జగదేవ్‌పూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): భూవివాదంలో అడ్డు తొలగించుకోవాలన్న ఉద్దేశంతో మద్యంలో విషం కలిపి హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్‌కు చెందిన నీరుగంటి నర్సింలు, గరిదాసు గోపీకి పొలానికి వెళ్లే బాట విషయంలో పంచాయితీ ఉన్నది. నర్సింలును చంపితే సమస్య ఉండదని బావించిన గోపి పథకం పన్నాడు. గత నెల 18న మద్యం సీసాలో గడ్డి నివారణ కోసం తెచ్చిన పురుగుల మందును కలిపి నీరుగంటి నర్సింలు గుడిసెలో పెట్టారు. ఈ సీసాను చూసిన నర్సింలు తన మామ మెండే కనకయ్య, నీరుగంటి అయిలయ్య, నీరుగంటి విఘ్నేష్‌ను పిలిచి తాగారు. వారి ఆరోగ్యం క్షీణించడంతో 23న గజ్వేల్‌లో ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లారు. వైద్యులు పరీక్షించి మద్యంలో విషం కలిపారని తేల్చారు. మెండే కనకయ్య కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదుతో ఎస్‌ఐ చంద్రమోహన్ విచారణ చేపట్టారు. యాదగిరిగుట్టలో తలదాచుకున్న తిమ్మాపూర్‌కు చెందిన గరిదాసు గోపి, స్వామి, అయిలయ్య పట్టుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.



రాయసముద్రం.. కళావిహీనం

- కాలనీల్లో నుంచి చెరువులోకి మురుగు ప్రవాహం
- నిలిచిన మినీట్యాంక్‌బండ్ పనులు
- భెల్ పరిశ్రమతో హద్దురాళ్ల పంచాయితీ

రామచంద్రాపురం టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కాలనీవాసులకు ఆహ్లాదకరంగా ఉండాల్సిన చెరువులు మురుగునీటి కూపాలుగా మారుతున్నాయి. మురుగు నీరు చేరి కళావిహీనంగా మారుతున్నాయి. ఇది రామచంద్రాపురం డివిజన్ పరిధిలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రాయసముద్రం చెరువు దుస్థితి. 120 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువును గతంలోనే రూ.7కోట్ల వ్యయంతో మినీట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రంగా చేయాలని సంకల్పించారు. మూడేళ్ల క్రితం రూ.5.1 కోట్లను విడుదల చేశారు. వేసవిలో చెరువు ఎండినప్పుడు పూడిక మట్టిని తీయించారు. వర్షాలు కురియడంతో చెరువు నీటితో నిండిపోయింది. నాటి నుంచి ఎక్కడి పనులు అక్కడే నిలిపివేశారు.


హద్దురాళ్లు ఏర్పాటు చేసిన భెల్ అధికారులు

20 కాలనీలు, బస్తీల నుంచి చెరువులోకి మురుగు

రాయసముద్రం చెరువుకు ఆనుకొని 20పైచిలుకు కాలనీలు, బస్తీలు ఉన్నాయి. ఈ ప్రాంతాల నుంచి మురుగు నేరుగా చెరువులోకి చేరుతున్నది. హెచ్ఐజీ, ఎల్ఐజీ కాలనీలకు చెందిన నీరు సైతం చెరువులోకి పారుతున్నది. వర్షాలు కురియకపోయినా మురుగు నీటితో చెరువు నిండుకుండను తలపిస్తున్నది. చెరువు అంతా గుర్రపుడెక్క పేరుకుపోయి పచ్చగా మారింది. జీహెచ్ఎంసీ నిధులతో ఈ గుర్రపుడెక్కను తొలగిస్తున్నప్పటికీ అక్కడే కుప్పలుగా పోస్తున్నారు. వాటిపై వివిధ రకాల పక్షులు విహరిస్తున్నాయి.

చెరువు గట్టు మాదంటూ ఫెన్సింగ్

చెరువు గట్టు మాదంటూ భెల్(బీహెచ్ఈఎల్) పరిశ్రమ వారు హద్దురాళ్లు ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టబోతే బీహెచ్ఈఎల్ అధికారులు నిత్యం అడ్డుకుంటున్నారు. రామచంద్రారెడ్డినగర్ కాలనీ నుంచి పాతరామచంద్రాపురం వరకు నిర్మించిన సిమెంటు రోడ్డు నిర్మాణం విషయంలోనూ అడ్డుపడగా.. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. హెచ్ఐజీ, ఎల్ఐజీ కాలనీల మీదుగా ఉన్న చెరువు గట్టు పైరోడ్డు వేయడానికి భెల్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రోడ్డు వేయకుండా అధికారులు వదిలిపెట్టారు. చుట్టుపక్కల కాలనీవాసులు వాకింగ్ చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వాకింగ్ చేసే వారికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నిర్మించిన బాత్‌రూంలు నిరుపయోగంగా మారాయి.

> **మురుగు మళ్లింపునకు ప్రతిపాదనలు**
>
> చుట్టుపక్కల కాలనీలకు చెందిన మురుగు చెరువులోకి రానివ్వకుండా అడ్డుకునేందుకు వీలుగా ప్రత్యేకంగా పైపులైన్ నిర్మాణం చేపట్టాం. రూ.3కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపాం. గతంలో చెరువు లోతు పెంచడానికి మిషన్ కాకతీయ కార్యక్రమం కింద మట్టి తొలగించాం. ఇందుకు రూ.5.1 కోట్లు ఖర్చు అయింది.
>
> -పావని, నీటిపారుదల శాఖ ఏఈ

రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు

- జిమ్మిక్కులకే సావిత్రిబాయి జయంతిని టీచర్స్ డేగా ప్రకటన
- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు


మాట్లాడుతున్న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

సంగారెడ్డి రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రాజకీయ స్వార్థం కోసమే బీజేపీ జమిలి ఎన్నికలని అంటుందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్‌భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకే ఒకే దేశం.. ఒకే ఎన్నిక అని బీజేపీ తీసుకువస్తుందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రంలో 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో జరిగిన ఉద్యమం సమయంలో కనీస గిట్టుబాటు ధర చెల్లిస్తామని చెప్పిన కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని మండిపడ్డారు. కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసినా ఎలాంటి ఉలుకుపలుకు లేదని ఎద్దేవా చేశారు. ఈ-ఫార్ములా కేసులో అవినీతి జరిగితే త్వరగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. జిమ్మిక్కుల కోసమే సావిత్రీబాయి జయంతిని టీచర్స్ డేగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. సర్వశిక్షా ఉద్యోగులు 25 రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్క రాములు, జిల్లా కార్యదర్శి జయరాజ్, మాణిక్యం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

సంగారెడ్డి అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రంలో రాష్ట్రస్థాయి బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పర్యవేక్షణలో ఆన్‌లైన్ వేదికగా పరీక్ష జరిగింది. గతనెల 18న జిల్లాస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన నలుగురు విద్యార్థులు వారి గైడ్ టీచర్ల సహకారంతో వచ్చి పాల్గొన్నారు. ఫలితాలను ఈ నెల 6,7వ తేదీల్లో వెల్లడిస్తామని నిర్వాహకులు తెలిపారు. గతేడాది సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లాకు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం దక్కడంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఈసారి ఉత్తమ ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

బండల మల్లన్న జాతరకు ఏర్పాట్లు

పటాన్‌చెరు, జనవరి 3(ఆంధ్రజ్యోతి) : భక్తుల కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన పటాన్‌చెరు డివిజన్ బండ్లగూడలోని బండల మల్లన్న జాతరకు ఆలయ నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 4, 5 తేదీల్లో రెండు రోజులపాటు కొనసాగే ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. కాగా, వందల సంవత్సరాల స్థల చరిత్ర ఉన్న మల్లన్న ఆలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్ పునరుద్ధరణకు పూనుకున్నారు. రూ.50 లక్షలతో ఆలయాన్ని పునర్‌నిర్మించారు. శని, ఆది వారాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం మల్లన్న కల్యాణోత్సవం, అనంతరం అగ్నిగుండాలు, బోనాల సమర్పణ, పెద్ద ఎత్తున అన్నదాన సంతర్పణ నిర్వహిస్తున్నామని నిర్వహణ కమిటీ, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్ తెలిపారు.


బండ్లగూడలోని మల్లన్న ఆలయం

అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- యూసీసీ కమిటీ అధ్యక్షుడు సాయిచందర్

పుల్కల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 1400 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని యూసీసీ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సాయిచందర్ డిమాండ్ చేశారు. సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ అధ్యాపలకు పేస్కేల్‌తో కూడిన వేతనమివ్వాలని శుక్రవారం యూనివర్సిటీ ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకుంటే 12 యూనివర్సిటీలకు బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు

పదెకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి

- తెలంగాణ రెడ్డి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రెడ్డి

దుబ్బాక, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : పదెకరాల వరకు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా కల్పించాలని తెలంగాణ రెడ్డి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రెడ్డి కోరారు. రైతుల బాగు కోసం మరిన్ని సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం రైతు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డిని కోరారు. గురువారం తెలంగాణ రెడ్డి హక్కుల సాధన సమితి నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. అగ్రకులపేదలకు విదేశీ చదువులకు ఉపకార వేతనంను అందించాలన్నారు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి చేనేత కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రెడ్డి హక్కుల సాధన సమితి సూచనలను పరిగణలోకి తీసుకుంటామని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతానని జితేందర్‌రెడ్డి హామినిచ్చారు.

కూలీల ప్రాణం మీదకు తెచ్చిన గెట్టు పంచాయితీ

నారుమడిపై విషప్రయోగం

మహిళా కూలీలకు వాంతులు

డి. ధర్మారంలో ఘటన



అస్వస్థతకు గురైన మహిళా కూలీలు, విషపూరితం చేసిన నారు

రామాయంపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : గెట్టు పంచాయితీ మహిళా కూలీల ప్రాణం మీదకు తెచ్చింది. రైతుల మధ్య ఉన్న భూవివాదం నారుమడిపై విష ప్రయోగానికి కారణమైంది. దీంతో ఏమీ తెలియని అమాయక కూలీలు నాట్లు వేసేందుకు వచ్చి వాంతులు చేసుకున్నారు. ఈ ఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం డి.ధర్మారంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన మల్లారెడ్డి, మరో రైతుకు కొంతకాలంగా వ్యవసాయ భూమి విషయంలో గొడవలున్నాయి. పక్కపక్కనే పొలాలు ఉండటంతో గెట్టు పంచాయితీ నడుస్తోంది. ఈ క్రమంలో మల్లారెడ్డి పొలం కౌలుకు తీసుకున్న రైతు ఎరుపుల పోశయ్య వరి నారు సాగు చేశాడు. నాట్లు వేసేందుకు సిద్ధం చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం కూలీలను సైతం పిలవగా.. పని ప్రారంభించారు. నాట్లు వేస్తుండగా పలువురు వాంతులు చేసుకుని అస్వస్థతకు గురయ్యారు. ఇదేమిటని నారుమడిలోకి దిగి చూడగా విషప్రయోగం జరిగినట్లు కౌలు రైతు గుర్తించాడు. వెంటనే కూలీలను నాట్లు ఆపి వేయించాడు. ఈ ఘటనపై రైతు మల్లారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఆస్పత్రిలో చేర్యాల ఏఎంసీ చైర్‌పర్సన్

- ఫుడ్‌పాయిజనా.. ఆత్మహత్యాయత్నమా?
- ఆత్మహత్యాయత్నం అవాస్తవమన్న భర్త వెంకన్న

చేర్యాల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత శుక్రవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిపాలవడం నియోజకవర్గ వ్యాప్తంగా కలకలం రేపింది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి చెందిన నల్లనాగుల శ్వేత సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో స్థిరపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొన్ని నెలల క్రితం చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆమె నియమాకమయ్యారు. స్థానికంగా జరిగే ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలలో అడపాదడపా పాల్గొంటున్నారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం చేర్యాల, కొమురవెల్లి తదితర మండలాల్లో ఘనంగా నిర్వహించినప్పటికీ ఆమె పాల్గొనలేదు. శుక్రవారం ఉదయం ఆమె కట్కూరు గ్రామంలోని ఇంట్లో గడ్డి నివారణ మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని, చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారన్న విషయం నియోజకవర్గంలో దావానంలా వ్యాపించింది. శ్వేతను మెరుగైన చికిత్స కోసం హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించి ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిసింది. అయితే, ఆమె భర్త నల్లనాగుల వెంకన్న ఆత్మహత్యాయత్నం ఆరోపణలను ఖండించారు. తన భార్య ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు గురైందని, అసత్య ప్రచారం చేయకూడదంటూ వీడియో సందేశంలో పేర్కొన్నారు.

సమ్మె ప్రభావం.. చదువుకు ఆటంకం

25 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

టీచర్లు కావాలంటూ కేజీబీవీ విద్యార్థుల ఆందోళన

విద్యాశాఖలో నిలిచిన సేవలు

మధ్యాహ్న భోజనం బిల్లుల ప్రాసెస్ బంద్

సిద్దిపేట అర్బన్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో చదువులకు ఆటంకం కల్గుతోంది. ఓవైపు పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతుండగా సిలబస్ పూర్తి చేయాల్సిన కీలకమైన సమయంలో కేజీబీవీల్లో పనిచేసే ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ సమ్మె విద్యాశాఖపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లాకు సంబంధించి 12 విభాగాల్లో ఫైల్స్ కదలడం లేదు.

సమ్మెలో 874 మంది ఉద్యోగులు

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 12 విభాగాల్లో సుమారు 874 మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు ఉన్నారు. సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్లు, ఏపీవోలు, సిస్టం అనలిస్టులు, టెక్నికల్‌పర్సన్‌లు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, కేజీబీవీ ఉద్యోగులు, యూఆర్ఎస్ ఎస్‌వోలు, సీఆర్‌టీలు, పీజీసీ, ఐఈఆర్పీలు 25 రోజులుగా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు.

> **సమస్యల పరిష్కారమయ్యే వరకు పోరాటం**
>
> 
>
> 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అసలు మీ సమస్య పెద్ద విషయం కాదని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ముఖం చాటేయడం బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. లేదంటే సమ్మె ఉద్ధృతం చేస్తాం.
>
> - కృష్ణవేణి, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకురాలు



ఉపాధ్యాయులు కావాలంటూ నిరసన తెలియజేస్తున్న కేజీబీవీ విద్యార్థులు, ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు(ఫైల్)

కేజీబీవీ విద్యార్థుల ఇంటిబాట

నిరవధిక సమ్మెతో కేజీబీవీ పాఠశాలల్లో విద్యాబోధన కుంటుపడింది. జిల్లా వ్యాప్తంగా 23 కేజీబీవీల్లో దాదాపు 300పైచిలుకు ఉపాధ్యాయులు ఉండగా వారంతా సమ్మెలో పాలుపంచుకుంటున్నారు. ఇప్పటికే గజ్వేల్, తొగుట కేజీబీవీల్లో విద్యార్థులు నిరసన తెలిపారు. ఉపాధ్యాయులు కావాలని పాటలు పాడుతూ నిరసన తెలపగా, ఇటీవల సోషల్‌మీడియాలో విస్తృతంగా ప్రచారమయ్యాయి. అటు తరగతులు లేకపోవడం, ఇటు పండుగ దగ్గరలోనే ఉండడంతో ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 30 నుంచి 40 శాతం మంది విద్యార్థులు కేజీబీవీ పాఠశాలల నుంచి ఇంటిదారి పట్టారు. సమ్మెలో ఉంటున్నప్పటికీ విద్యార్థులకు రక్షణగా రాత్రి సమయాల్లో టీచర్లు హాస్టళ్లకు వెళ్తున్నారు. కానీ బోధన మాత్రం చేయడం లేదు. ప్రభుత్వం ఎస్‌వోలకు బదులుగా ప్రభుత్వ ఉపాధ్యాయులను పర్యవేక్షించాలని సూచించడంతో గత నెల 27వ తేదీ నుంచి రాత్రి సమయాల్లోనూ వారు ఉండడం లేదు. పూర్తిస్థాయిలో సమ్మెలో పాల్గొంటున్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండడం, అలాగే ఇంటర్మీడియట్ పరీక్షలు షెడ్యూల్ విడుదల కావడంతో ప్రస్తుత సమయంలో సమ్మెతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొన్నది.

నిలిచిపోయిన సేవలు

సమ్మెతో జిల్లా, మండల స్థాయి కార్యాలయాల్లో ఫైలు ఆగిపోయాయి. స్కూల్ ఎడ్యుకేషన్ సమగ్ర శిక్షా అధికారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. డీఈవో కార్యాలయాల్లో నిత్యం ఉన్నతాధికారులకు అందించాల్సిన ఫైల్స్ ఆగిపోయాయి. ప్రధానంగా మధ్యాహ్న భోజన పథక బిల్లులు, యూడీఐ ప్లస్ డాటా నమోదు, టీచర్ల ఆన్‌లైన్ డేటా అప్లోడ్, అప్‌గ్రేడేషన్ వంటి అనేక పనులు నిలిచిపోయాయి.

> **సంగారెడ్డి జిల్లాలో ఎంఆర్‌సీ, కేజీబీవీల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు**
>
> సంగారెడ్డి అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో కేజీబీవీలతో పాటు మండల వనరుల కేంద్రాల(ఎంఆర్‌సీ) సేవలు నిలిచిపోయాయి. దీంతో జిల్లా విద్యాశాఖ చర్యలకు ఉపక్రమించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు తాత్కాలికంగా విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లాలో 18 మంది స్ట్రాంగ్ టీచర్లను ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించేలా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను తాత్కాలికంగా డిప్యూటేషన్‌పై నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 29 ఎంఆర్‌సీ కార్యాలయాల్లో ఇద్దరు చొప్పున స్ట్రాంగ్ ఉపాధ్యాయులను తాత్కాలికంగా డిప్యూటేషన్‌పై కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ముగిసి విధుల్లో చేరే వరకు వారి స్థానాల్లో సర్కారు ఉపాధ్యాయులు విధుల్లో ఉండనున్నారు.

జీవో 355తో ఖజానా ఖాళీ

- సదాశివపేటలో దుర్వినియోగం
- కోవిడ్-19 వెళ్లినా కొనసాగుతున్న జీవో...
- అధికారులను తప్పుతోవ పట్టించే యత్నం..!

సదాశివపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కొవిడ్ 19 లాక్‌డౌన్ తరువాత అత్యవసర ఖర్చుల కోసం ప్రభుత్వం జీవో 355 విడుదల చేసింది. ఈ మేరకు లక్ష జనాభా ఉంటే రూ.5 లక్షలు ఖర్చు చేసే అధికారం బల్దియా కమిషనర్లకు కట్టబెట్టింది. ఇదే అదునుగా సదాశివపేట బల్దియాలో అధికారులు ఈ జీవోను అడ్డుపెట్టుకుని బల్దియా ఖజానాను ఖాళీ చేశారు. 2024 ఫిబ్రవరిలో పదవీ-బాధ్యతలు చేపట్టిన కొత్త పాలక వర్గం సాధారణ నిధులను డ్రా చేసేందుకు జీవో 355ను ఉపయోగించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2024 జూన్ 22న జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్ల ఆమోదంతో 116 అంశాలతో రూపొందించిన ఎజెండాలో అనేక అంశాలకు జీవో 355ను జోడించి బిల్లులు పెట్టడం.. వీటికి పాలకవర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తున్నది. జీవో 355తో చేసిన బిల్లుల మంజూరుతో మున్సిపల్ జనరల్ ఫండ్ నిల్వ రూ.1.18 లక్షలకు పడిపోయి ఖజానా మొత్తం ఖాళీ అయ్యింది. ఈ జీవో ద్వారా సంక్రమించిన ఆర్థిక అధికారాలను కమిషనర్ దుర్వినియోగం చేయడంపై పలువు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



బల్దియా అధికారులకు వరంగా..

సదాశివపేట బల్దియాలో అధికారులకు జీవో 355 వరంగా మారింది. బల్దియాలో జరుగుతున్న అన్ని రకాల పనులకు అత్యవసర ఖర్చుల కింద మున్సిపల్ సాధారణ నిధులను ఖర్చు చేసేందుకు ఈ జీవో కింద బిల్లులు డ్రా చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో రూ.లక్షల్లో నిధుల ఖర్చు, మెప్మా విభాగం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మహిళా సదస్సు(సీఎం సభ)కు సదాశివపేట బల్దియా తరఫున 100 మహిళలను తీసుకెళ్లిన ఖర్చును సైతం ఈ జీవో ఖాతాలో వేశారు. మున్సిపల్ కార్యాలయానికి, ప్రజాపాలనా, అధికారిక కార్యక్రమాలకు, ఇతర సమావేశాలకు ముఖ్య ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఎవరొచ్చినా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ ఖర్చులు, అధికారులు, సిబ్బంది భోజనాలు, టీ, టిఫిన్లు, బతుకమ్మ పండగ చీరల పంపిణీ, బల్దియా బడ్జెట్ సమావేశం సందర్భంగా కౌన్సిలర్లు, సిబ్బందికి పెట్టిన వెజ్-నాన్‌వెజ్ భోజనాల ఖర్చులు, చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ల వాహనాల అద్దెలు, ఇతర మున్సిపల్ వాహనాల మరమ్మతుల ఖర్చులు కూడా జీవో 355 కింద చెల్లింపులు జరిపారు. అంతే కాకుండా ప్రజాపాలన కార్యక్రమానికి హాజరైన తహసీల్దార్, ఆర్‌డీవోలకు అందించిన డ్రైఫ్రూట్స్, టీ, కాఫీ, స్నాక్స్‌ల ఖర్చులు ఎజెండాలో ప్రతిపాదించారు. ఇదివరకే జరిగిన రిపబ్లిక్‌డే, రంజాన్, బక్రీద్ దసరా, బతుకమ్మ పండగలతో పాటు రాబోయే నూతన తెలుగు సంవత్సర ఉగాది పండగ-శ్రీరామ నవమి ఉత్సవాల నిర్వాహణకు అయ్యే ఖర్చులకు సంబంధించిన బిల్లులు కూడా జీవో 355 ద్వారా చెల్లించేందుకు ప్రతిపాదించారు. పట్టణంలో ముఖ్య ప్రజాప్రతినిధుల వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, హరితహారం, మొక్కల పెంపకం, మొక్కల పంపిణీ కోసం చేసిన ఖర్చులు, ఆస్తిపన్ను వసూళ్ల కోసం ఏర్పాటు చేసిన వాహనాల అద్దెలు, సంక్షేమ పథకాల ప్రచారం, ప్రజాపాలన, అధికారిక కార్యక్రమాల కోసం ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలు, ఆడంబరాలు, ప్రచార కార్యక్రమాల ఖర్చులు కూడా ఈ జీవో కిందకే తేవడం వివాదస్పదంగా మారుతున్నది. జీవో 355 మాటున బల్దియా ఖజానా మొత్తం ఖాళీ చేశారు. ప్రజల పన్నులతో నిండుకుండలా ఉన్న బల్దియా ఖజానాను ఇష్టానుసారంగా ఖాళీ చేస్తున్నారు. జీవో 355 నిభందనలకు విరుద్ధంగా పెట్టిన ఖర్చులపై సమగ్ర విచారణ జరిపించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

భవిష్యత్‌లో తప్పు పట్టకుండా..

ఇష్టారీతిన చేసిన ఖర్చులకు భవిష్యత్‌లో అభ్యతరం చెప్పకుండా, తప్పు పట్టకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు జీవో 355తో ఆడిట్ అధికారులను తప్పుతోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ జోవోను అడ్డుపెట్టుకుని బల్దియా అధికారులు చేసిన ఖర్చులను ఉన్నతాధికారులు, ఆడిట్ అధికారులు ఎంత వరకు సమర్థిస్తారో వేచి చూడాల్సిందే.

నేడు జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

సంగారెడ్డి అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో ఈ నెల 4న జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షురాలు సునీతకన్నా, ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సోషల్ ఫోరంలో రిజిస్ట్రేషన్ చేసుకన్న పదో తరగతి విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షకు హాజరుకావాలని సూచించారు. జిల్లా స్థాయి నుంచి తొమ్మిది మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయి పరీక్షకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

పటాన్‌చెరు, జనవరి 3(ఆంధ్రజ్యోతి): అమీన్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వెంకట్‌రాంరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30వరకు అమీన్‌పూర్‌గ్రామం, ఎన్టీఆర్ కాలనీ, నరేంద్రకాలనీ, శంతన్‌గ్రీన్‌హోమ్స్, సాయిఅంబికా, పీఎస్ఆర్.కాలనీ, శాంతిశ్రీనగర్, ఐలాపూర్‌తండా, భూదాన్‌కాలనీల్లో, మధ్యాహ్నం 1-30 గంటల నుంచి సాయంత్రం 4-30వరకు వెదిరీకాలనీ, ఐలాపూర్‌తండా, అమీన్‌పూర్, చక్రపురి, శ్రీవాణి తదితర కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు.

● పాపన్నపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని మిన్‌పూర్ 132 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా పొడ్చన్‌పల్లి, కొత్తపల్లి, గాంధారిపల్లి, నాగ్సాన్‌పల్లి, నార్సింగి, గాజులగూడెం, కొడుపాక, మిన్‌పూర్, కుర్తివాడ, అచ్చనపల్లి ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

గజగట్లపల్లిలో గ్రామసభ

చిన్నశంకరంపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గజగట్లపల్లిలో శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. పంచాయతీ ప్రత్యేకాధికారి లక్ష్మీప్రవీణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి ప్రణాళికపై చర్చించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే 95 శాతం పూర్తయినట్లు పంచాయతీ కార్యదర్శి సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్‌గౌడ్, అంగన్‌వాడీ కార్యకర్త వసంత, ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

నర్సాపూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్ పట్టణంలోని 15వ వార్డులో శుక్రవారం స్థానిక కౌన్సిలర్ లలితాభిక్షపతి సీసీ రోడ్డు, మురుగు కాల్వల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రూ.10 లక్షలతో ఈ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతితో, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

● కాంగ్రెస్ నేత నీలం మధుముదిరాజ్



నీలం మధుతో సమావేశమైన రాష్ట్ర మత్స్యకార సంఘాల నాయకులు

పటాన్‌చెరు, జనవరి 3: మత్స్యకారులు ఎదుర్కుంటున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు నీలం మధుముదిరాజ్ అన్నారు. శుక్రవారం రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన మత్స్యకార సంఘాల చైర్మన్లు, నాయకులు ఆయనతో సమావేశమై సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా సంఘాల బలోపేతానికి నిధులు అందించాలని కోరారు. సొంత భవనాల నిర్మణంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలను మరింత ఆధునీకరించేందుకు చూడాలన్నారు. ఈ సంధ్భంగా నీలం మధు మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక ప్రగతికి కృషి చసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ నెల 10న వనపర్తి జిల్లా పానగల్‌లో పండగసాయన్న విగ్రహావిష్కరణకు హాజరు కావాలని మత్స్య సహకార సంఘాల చైర్మన్లను ఆహ్వానించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు నీల రాజు, కొలిపాక నర్సయ్య, రఘు, సంజయ్‌బాబు, బుస్స మల్లేశం, టీ.గోపాల్, మద్దులేటి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శుక్రవారం సావిత్రిబాయి జయంతి సందర్భంగా చిట్కుల్‌లో ఆమె చిత్రపటానికి నీలం మధు ఘనంగా నివాళులర్పించారు.



తోపాజి అనంతకిషన్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తోపాజి అనంతకిషన్‌కు ఘన సన్మానం

సంగారెడ్డి రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని మహిళా జూనియర్ కళాశాలలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి హాజరైన వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోపాజి అనంతకిషన్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సంస్థ తరఫున కళాశాలలో సావిత్రిబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



గాయత్రి(ఫైల్)

హత్నూర, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): హత్నూర మండలం పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాయత్రి నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసేందుకు రోజుమాదిరిగానే గురువారం ఉదయం ఇంటి నుంచి వెళ్లింది. రాత్రికి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబీకులు ఆమె సెల్ ఫోన్‌కు ఫోన్ చేయగా.. స్విచ్ ఆఫ్ అని వచ్చింది. బంధుమిత్రుల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మరో ఘటనలో..



ఐశ్వర్య(ఫైల్)

రామచంద్రాపురం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రవీందర్ కథనం ప్రకారం... కర్ణాటక రాష్ట్రం గుల్బార్గాకు చెందిన భీమరాయ, నాగమ్మలు కూతురు ఐశ్వర్య(18)తో కలిసి 6 నెలల క్రితం తెల్లాపూర్‌లోని ఇందిరానగర్‌కు వలస వచ్చారు. ఐశ్వర్య అపర్ణ నియో మాల్‌లో పని చేస్తుంది. డిసెంబరు 29న ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధుమిత్రుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తల్లిదండ్రులు శుక్రవారం సాయంత్రం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు ఎస్ఐ సురేశ్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

ఘన నివాళి



సంగారెడ్డి కలెక్టరేట్‌లో సావిత్రిబాయిపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి



నారాయణఖేడ్ గ్రంథాలయంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో సావిత్రిబాయిపూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్లు వల్లూరు క్రాంతి, రాహుల్ రాజ్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. తెల్లాపూర్‌లో నిర్వహించిన సావిత్రిబాయి జయంతి కార్యక్రమానికి టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

-న్యూస్ నెట్‌వర్క్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)



మెదక్ అర్బన్ : సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, అధికారులు, మహిళా ఉపాధ్యాయులు



కోహీర్ : దిగ్వల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

పెండింగ్ జీతాలను ఇప్పించండి

● ఎమ్మెల్యే రోహిత్‌రావుకు వినతి



మెదక్ కల్చరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే ఇప్పించాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు జిల్లా ఆస్పత్రి పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొందరు ఉద్యోగులు కోరారు. ఆరుగురు డాక్టర్లు, ఎనిమిది మంది స్టాఫ్ నర్సులు, నలుగురు ల్యాబ్ టెక్నీషియన్, ఒకరు వెంటిలేటర్ టెక్నీషియన్ ఇలా మొత్తం 33 మందికి జీతాలు రావడం లేదని శుక్రవారం కలెక్టరేట్‌కు వచ్చిన ఆయనతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. అధికారులతో మాట్లాడి తమ జీతాలు వచ్చేలా చూడాలని విన్నవించారు.

ఆర్డీవోకు జీపీ కార్మికుల వినతి

జహీరాబాద్, జనవరి3(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల్లో పని చేసే కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మైపాల్, సాయిలు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీ కార్మికులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్డీవో రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

వాయు కాలుష్యం నివారించాలి

రామచంద్రాపురం టౌన్ జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : పారిశ్రామికవాడల నుంచి వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోందని, నివారణకు చర్యలు తీసుకోవాలని తెల్లాపూర్ పురపాలక పట్టణానికి చెందిన మైహోం అంకుర విల్లాల యజమానులు, సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం రామచంద్రాపురంలోని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు శ్రీధర్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి నిధులు ఇవ్వండి

రామచంద్రాపురం టౌన్ జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కాలనీల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బొంబేకాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాలు ప్రహరీ, మ్యాక్‌సొసైటీ, బీడీఎల్‌కాలనీల ప్రహరీలు, ఎల్ఐజీకాలనీలో భూగర్భ మురుగు పైపులైన్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉప కమిషనర్ సురేష్, ఎస్ఈ శంకర్ పాల్గొన్నారు.

భూ సర్వేకు రైతులు సహకరించాలి

● మెదక్ ఎంపీ రఘునందన్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ అర్బన్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): రామాయంపేట బైపాస్ రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరించాలని, భూ నిర్వాసితులకు వాస్తవాలను వివరించాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎన్‌హెచ్-76డీజీ మెదక్ - సిద్దిపేట వరకు 69 కిలోమీటర్ల బైపాస్‌లో భూములు కోల్పోతున్న రైతులతో ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్ సమావేశం నిర్వహించారు. భూ నిర్వాసితుల పరిస్థితిని, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..బైపాస్ నిర్మాణంలో రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 2.65 కిలోమీటర్ల సర్వేకు రైతులు సహకరించాలన్నారు. ఆర్డీవో, తహశీల్దార్ స్థాయిలో క్షేత్రస్థాయి సర్వే ద్వారా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. భూ నిర్వాసితుల సమస్యలను కేంద్ర మంత్రి గడ్కారీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్వాసితుల పరిహార విషయంలో నిబంధన మేరకు రిజిస్ట్రేషన్ ధరలకు అనుగుణంగా పరిహారం అదేలా చర్యలు చేపడుతామన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు నియోజకవర్గ అభివృద్ధిలో రైతులు భాగస్వాములు కావాలని, మీ కష్టాలను తీర్చే విధంగా వెంట ఉంటానన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నేషనల్ హైవే ఈఈ బలరామకృష్ణ, డీఈ అన్నయ్య, ఏఈ మురళీకృష్ణ, ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ రజని, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

అటవీ మార్గం.. అతివేగం..

(ఐదో పేజీ తరువాయి)

గుండెలు పగిలేలా విలపించారు. ఐశ్వర్య మృతి వార్త తెలిసి గ్రామమంతా మార్చురీకి తరలివచ్చింది.

సొంత గ్రామాలకు వస్తూ..

హైదరాబాద్‌లో నివాసముండే అనసూయ నెలకోసారి స్వగ్రామమైన కౌడిపల్లికి వచ్చి వెళ్తుండేవారు. ఆమె ముగ్గురు కొడుకులూ హైదరాబాద్‌లోనే పనిచేసుకుంటుండడంతో ప్రతీ నెల సొంతూరికి వచ్చి బంధువులు, ఆత్మీయులను కలిసి వెళ్లేవారు. ఈసారి మాత్రం ఆమె సొంతూరికి చేరకుండానే మృత్యువాత పడ్డారు. నర్సాపూర్ మండలం ఎల్లారెడ్డిగూడ తండాకు చెందిన మాలోత్‌ప్రవీణ్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. చిన్న వయసు ఉన్న పిల్లలను అనాథలను చేసి వెళ్లిపోయావా అని ఆయన కుటుంబం, బంధువులు కన్నీళ్లు పెట్టుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అంజనేయులుగౌడ్ ఓదార్చారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.



మృతదేహంపై పడి ఏడుస్తున్న ఐశ్వర్య తల్లి



నుజ్జునుజ్జు అయిన ఆటో

సాగులో జాగ్రత్తలు పాటించాలి : ఏవో

సంగారెడ్డి రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : రైతులు పంటల సాగులో, కోతల సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఏవో ఝాన్సిలక్ష్మీ తెలిపారు. సంగారెడ్డి మండలం నాగపూర్ గ్రామంలో శుక్రవారం రైతులకు పంటల చీడపీడలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో గాయత్రి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మొక్కలు పెంచాలి : ఏపీఎం

రేగోడు జనవరి 3(ఆంధ్రజ్యోతి): మహిళలు ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని ఏపీఎం సంగీత అన్నారు. శుక్రవారం డ్వాక్రా సంఘాల మహిళలకు మొదటి విడతగా 250 మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీసీలు రాములు, కృష్ణయ్య, అనసూయ, మంజుల తదితరులు ఉన్నారు.

రాచన్న స్వామి హుండీ లెక్కింపు



కోహీర్, జనవరి 3 :(ఆంధ్రజ్యోతి) మండల పరిధి బడంపేట గ్రామంలోని రాచన్నస్వామి దేవాలయ హుండీని శుక్రవారం లెక్కించారు. మొత్తం రూ. 6.62 లక్షల హుండీ ఆదాయం వచ్చినట్లు ఈవో శివరుద్రప్ప తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ సురింటెండెంట్ శివరాజ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జనవరి 3(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం నారాయణఖేడ్‌లోని తన ఇంటి వద్ద పంపిణీ చేశారు.

● మాసాయిపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మాసాయిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఐదుగురికి మంజురైన చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

చిలప్‌చెడ్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డీఎల్‌పీవో యాదయ్య సూచించారు. శుక్రవారం మండలం పరిధిలోని చండూరు గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.